# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది : 18 సెప్టెంబర్, 2021.**

**ప్రచురణార్థం:** ప్రతిపక్షనేత ఇంటివద్ద జరిగిన ఘటనపై సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి ఖండనను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు నివాసంపై జోగి రమేష్ నాయకత్వంలో వైసిపి కార్యకర్తల దాడిని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు ఖండించారు. రాజకీయ విమర్శలను రాజకీయంగానే ఎదుర్కోవాలి తప్ప భౌతిక దాడులకు పాల్పడడం సరికాదు. రాజకీయ విమర్శలను వ్యక్తిగత దాడుల స్థాయికి ఎవరు దిగజార్చినా అది తప్పు. ఇలాంటి ధోరణులను ముఖ్యమంత్రి నివారించి వుండాల్సిందని, పోలీసులు దానికి అనుమతించి వుండాల్సింది కాదని ఆయన అన్నారు. రాజకీయాల్లో వ్యక్తులపై అనాగరిక భాష ఉపయోగించే విషసంస్కృతికి ఏ పార్టీ అవకాశం ఇవ్వరాదు. చిల్లర తగాదాలు మాని రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారంపై కేంద్రీకరించాలని, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపి, కేంద్ర ప్రభుత్వ విధానాలను నిలదీయాలని రెండు పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

= = = =